విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - భీమిలి: పెన్షన్ ని వెయ్యి నుంచి తొమ్మిది వేల రూపాయలకు పెంచాలని చిట్టివలస ప్రావిడెంట్ ఫండ్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అల్లు బాబురావు డిమాండ్ చేశారు. చిట్టివలస ప్రావిడెంట్ ఫండ్ పెన్షనర్ల సంఘం బుధవారం తగరపువలస అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైలు ప్రయాణంలో రాయితీ ఇవ్వాలని, ఈఎస్ఐ ద్వారా ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. సంఘం నాయకులు మోర అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మూడువేల రూపాయలు సామాజిక పింఛను ఇస్తున్నప్పుడు కార్మిక కంట్రిబ్యూషన్ పెన్షన్ వెయ్యి రూపాయలు ఇవ్వడం దారుణమని అన్నారు. దీన్ని పెంచే ఆలోచన చేయాలని కోరారు. వెయ్యి రూపాయలు పింఛను మొత్తంతో ఎలా బతకాలని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి దామోదుల బాబ్జి, తూతిక సోమరాజు, నూలు ఆదినారాయణ, కానూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యశ్రీ పేదలకు వరం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: సీఎం జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుంచి 25 లక్షలకు పెంచి మెరుగైన వైద్య సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చారని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. బుధవారం మండలంలో కొండకర్ల గ్రామంలో ఎమ్మెల్యే, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార వర్మ (తేజ)తో కలిసి నూతన వైయస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, జెడ్పీటీసీ లాలం రాంబాబు, కో జెడ్పీటీసీ నర్మాల కుమార్, మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి విన్నంరాజు వాసు, ఎంపీటీసీలు శనివాడ జవ్వాలనాయుడు, రావి నాగలక్ష్మి, శోభన్ బాబు, పీఏసీఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు ఉమ్మిడి జగన్, బలిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా పథకం ప్రాజెక్టు పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సిఎం సాయి కాంత్ వర్మ బుధవారం నగర పరిధిలో మద్రిపాలెం వద్దగల తాగునీటి సరఫరా పథకం ప్రాజెక్టును పరిశీలించారు. ఈ పరిశీలనలో ప్రాజెక్టు వివరాలు నీటి సరఫరా విధానాన్ని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ కెవిఎస్ రవిని అడిగి తెలుసుకున్నారు. కమిషనరు మాట్లాడుతూ తాగునీటి సరఫరా పథకం నుండి 40.39 స్క్వేర్ కిలోమీటర్ల ద్వారా 48 వేల కనెక్షన్లు లక్ష్యం కాగా ప్రస్తుతం పదిహేను వేల నీటి కనెక్షన్లు ద్వారా నీటి సరఫరా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజనీర్ మత్స్యరాజు, జోన్-5 కమీషనరు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు జన నీరాజనం పడదాం

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - చింతపల్లి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లి పర్యటనకు వస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని గిరి జనం నీరాజనం పట్టాలని వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జనం మెచ్చిన నేత జగనన్న గిరి జనం చెంత తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడంతోపాటు విద్యా ర్థులకు ట్యాబుల పంపిణీ నిమిత్తం గిరిజనుల చెంతకు మన్య ప్రాంత పర్యటనకు విచ్చేయుచున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఇచ్చిన బాక్సైట్ జీవో నెంబర్ 97 రద్దు చేసి గిరిజనులకు భరోసా ఇచ్చిన జగనన్న నేడు ముఖ్యమంత్రిగా గిరిజనుల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు చింతపల్లి పర్యటనకు వస్తున్న తరుణంలో జనం తండోప దండాలుగా తరలివచ్చి ముఖ్యమంత్రి రుణం తీర్చుకునేందుకు ఆయన పాల్గొనే సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పాయకరావుపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఎస్సీ (మాల) కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. సుమారు వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవవరపు సూర్య చక్రం, ధనిశెట్టి బాబురావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, మైలపల్లి అశోక్ చక్రవర్తి, కేసనకుర్తి సత్తిబాబు, అనిశెట్టి వెంకట సూరి తదితరులు పాల్గొన్నారు.

భారీగా తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర - నక్కపల్లి: విజయనగరం జిల్లా భోగాపురంలో జరగనున్న యువ గళం భారీ ముగింపు సభకు జనసేన టీడీపీ పార్టీల కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత సారథ్యంలో మండల టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో దేవర సత్యనారాయణ, వైబోయిన రమణ, నానేపల్లి రాఘవులు, గింజల లక్ష్మణరావు, తుమ్మల వెంకటరమణ, పేకేటి రాజారావు తదితరులు ఉన్నారు.

పాయకరావుపేట: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభకు పాయకరావుపేట మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశి విశ్వనాథ్, కీర్తి సీతారాం, లెక్కల గోవింద నాయుడు, కట్టా శ్రీను, రాజాన ఆది తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్య వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలోని పలు హైస్కూల్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల్లో మద్ది గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు, స్థానిక ఎంపీపీ కే.రాంబాబు ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనేకంటే నేటి బాలలే రేపటి సైంటి స్టులుగా తయారవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు బి.సత్యనారాయణ, ఎంఈఓ బాబూలాల్, మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనలో స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలి

విశాలాంధ్ర - అరకులోయ: పాడేరు మన్యం అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో ఆదివాసులకు నూరు శాతం ఉద్యోగ అవకాశాల జీవో నెంబర్ 3 చట్టబద్ధత, ఆదివాసి స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ డిసెంబర్ 21న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదివాసి ప్రాంతమైన చింతపల్లిలో పర్యటన చేస్తున్న నేపథ్యంలో ఆదివాసులకు శతశాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే జీవో నెంబర్-3 రద్దయి మూడు సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు న్యాయం చేకూరే విధంగా జోక్యం చేసుకోలేదన్నారు. చింతపల్లి పర్యటనలో జీవో నెంబర్-3 చట్టబద్ధతకై, ఆదివాసి స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ కోసం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

ఉన్నత చదువులకు జగనన్న విదేశీ విద్యా దీవెన

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా అవకాశం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాల్లో గల టాప్ 50 విశ్వవిద్యా లయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా ఇతర కోర్సులలో విద్యను అభ్యసించే వారికి శత శాతం ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన విద్యార్థులు అమెరికాలో (యూఎస్ఏ) కార్నర్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్ ఇంజినీ రింగ్ మేనేజ్మెంట్ కోర్సు చదువుతున్న సుదీపకు (ఓ బి సి) రూ.13,78,666/-లు. కజకిస్తాన్ లో అల్ ఫరాబి నేషనల్ యూనివర్సిటీలో చదువుతున్న బొడ్డు దీన రాచెల్ (ఎస్. సి.) కు రూ.6,00,400/-లు మొత్తం రూ.19 లక్షల 79 వేల 068/-ల చెక్కును అందజేశారు. అదేవిధంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీకి తయారవుతున్న మొల్లి మధు పోలి ప్రతాప్, గన్నంరాజు సత్య శివరాం రాజ వంశీ, కొరుప్రోలు సత్య సాయి రాజ్, అమలకంటి కృష్ణ వర్ధన్ లకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున రూ.4 లక్షలు చెక్కును అందజేశారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యారంగ సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డీఆర్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.బా బ్జి, జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు విలయతాండవం చేస్తు న్నాయన్నారు. దీనివలన విద్యార్థులు సరైన మౌలిక సదు పాయాలు లేక చదువుకోవడానికి ఇబ్బంది పడే పరిస్థితి ఉం దని అన్నారు. అదేవిధంగా సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, కామాటి మొదలగు పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అన్నారు. అనకా పల్లి కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయ కులు జగదీష్, రవి, ప్రకాష్, చరణ్, కౌశిక్, వి.జస్వ ంత్, పవన్, సిహెచ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

అల్యూమినియం కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - మునగపాక: సంక్షోభంలో ఉన్న అల్యూ మినియం పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకొని కార్మికులకు ఉపాధి కల్పించాలని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై.ఎన్.భద్రం డిమాండ్ చేశారు. మండలంలో వాడ్రాపల్లి ఆవ వద్ద జరిగిన అల్యూమినియం వర్కర్ల వన సమారాధన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనకాపల్లి జిల్లాలో ఉన్న చిన్న అల్యూమినియం పరిశ్రమలకు ముడిసరుకు కొరత, అల్యూమినియం పాత్రలు వాడకం తగ్గి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పరిశ్రమలు మూతపడడంతో అందులోని పని చేస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోయి వలసలు వెళ్లి కూలి పని చేసుకోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నీల కంఠ శ్యాము, పెంటకోట ప్రసాద్, కోశాధికారి కొండూరి గిరిబాబు సారథ్యంలో జరిగిన సమావేశంలో సీనియర్ అల్యూమినియం కార్మిక నేతలు ఎంపీ రాజు, దివాకర్‌లకు సత్కారం చేశారు. సీనియర్ ఏఐటీయూసీ నాయకులు, అల్యూమినియం యూనియన్ నేత కొండూరు వీరాచారి, సీపీఐ మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు, కార్మిక నేతలు పెంటకోట వాసు, మద్దాల అప్పారావు, శంకర్రావు, కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

గీతంలో భారత అణుశక్తి విభాగం 67వ వార్షిక సమావేశాలు

విశాలాంధ్ర - మధురవాడ: భారత అణుశక్తి విభాగానికి అనుబంధంగా గల బోర్డు ఆఫ్ రీసెర్చి ఇన్ న్యూక్లియర్ సైన్సెస్ ఆధ్వర్యంలో సాలిడ్ స్టేట్ ఫిజిక్స్‌పై 67వ వార్షిక సమావేశాలు బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వందలాది మంది అణుశాస్త్ర పరిశోధకుల సమక్షంలో ప్రారంభమ య్యాయి. బార్క్ ఫిజిక్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎం.యూసఫ్ మాట్లాడుతూ విశాఖలో బార్క్ నెలకొల్పుతున్న అణుపరిశోధన కేంద్రం దేశంలోనే అతి పెద్దది అన్నారు.

గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మాట్లాడుతూ భౌతిక, రసాయన, జీవశాస్త్రాల మధ్య అంతర్ విభాగ పరిశో ధనలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, కన్వీనర్‌లు డాక్టర్ ఎల్.ఎమ్.పంత్, డాక్టర్ జి.రవికుమార్, కార్యదర్శి డాక్టర్ మోహిత్ త్యాగి, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అధిపతి చైతన్య వర్మ పాల్గొన్నారు.

విద్యార్థుల విదేశీ విద్యకు రూ.2.23 కోట్ల ఆర్థిక సాయం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విద్యార్థుల ఆశయాలకు అనుగుణంగా ఆర్థిక చేయూతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులను రాష్ట్ర ముఖ్య మంత్రి బుధవారం విడుదల చేశారు.

ఈ రెండు పథకాల్లో భాగంగా జిల్లా నుంచి 24 మంది విద్యార్థులు రూ.2,23, 23,020 మేర ఆర్థిక లబ్ధి పొందారు. 2022-23, 2023- 24 సం.లకు జగనన్న విదేశీ విద్యాదీవెన, 2023-24 సం.కు జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మీట నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మల్లికార్జున, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణా ధికారి ఎం.పోలి నాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.రామా రావు, బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బంది భిక్షాటన

విశాలాంధ్ర - కె.కోటపాడు: తమ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు బుధవారం మండల కేంద్రంలో నినాదాలు చేపడుతూ భిక్షాటన చేశారు. ఐసీడీఎస్ కే.కోటపాడు ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీల సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులు చుట్టూ తిరుగుతున్నా స్పందించ లేదని అన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె విరమిం చేది లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.కుమారి, భవాని, సిపిఎం నాయకులు గండి నాయన బాబు, ఎర్ర దేవుడు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ వారు చేపట్టిన సమ్మె బుధవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో భిక్షాటన చేశారు. సంఘం మండల అధ్యక్షురాలు కె.కొండమ్మ మాట్లాడుతూ న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి సత్యవతి, పవిత్ర, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

వి.మాడుగుల: సమస్యలు పరిష్కరించాలని మాడుగులలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడాల కొండలరావు, పుట్టా అమరయ్య శెట్టి గుప్తా, సీనియర్ నాయకులు

మైచర్ల జగ్గారావు, బుడబండి రాజు, బలిబోయిన అప్పారావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏసురాజ్ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: తమ డిమాండ్ల సాధనకు అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతోంది. పరవాడ తహశీల్దార్ కార్యాలయం

వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మద్దతు ప్రకటించి సంఘీభావాన్ని తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలను ప్రభుత్వం సచివాలయం సిబ్బంది ద్వారా బద్దలు కొట్టించడం దుర్మార్గమైన చర్య అన్నారు. టీడీపీ నాయకులు ఎ.సన్యాసప్పారావు, ఎం.అప్పలనాయుడు, బి.తాతారావు పాల్గొన్నారు. అలాగే సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాథం, వైసీపీ నాయకులు చింతకాయల ముత్యాలు అంగన్వాడీలకు మద్దతు ప్రకటించారు. సిపిఎం నాయకులు వివి రమణ,అంగన్వాడీ నాయకులు సిహెచ్ దేవి, అమ్మాజీ, నీలిమ, కనక, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అగనంపూడి రైతు బజారు నిర్మాణం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: అగనంపూడి రైతు బజారు నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నట్టు విశాఖ జిల్లా మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.కె ఐసిన్, డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ పి.నాగరాజు తెలిపారు. బుధవారం స్థలాన్ని పరిశీలించారు. స్టాల్స్, పార్కింగ్ స్థలంపై పరిశీలన చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానంద శర్మ, ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్య నారాయణ, ఆర్ఐ ఎం.మహేష్, సర్వేయర్ రామారావు, శ్రీను పాల్గొన్నారు.

ఏసుపాదంను కలిసిన త్రినాధరావు

విశాలాంధ్ర - అరకులోయ: మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రిస్టమస్ సంబరాలకు బుధవారం విచ్చేసిన లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ ఫౌండర్ ఏసుపాదంను వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారులు వంతాల త్రినాధరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనం తరం ఏసుపాదంకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి దుశ్శాలువాతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ విజయ కుమార్, మాజీ ఎంపీటీసీ సుందర్రావు, వైసీపీ నాయకులు కొండలరావు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అధ్యయన ఉత్సవాలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహ లక్ష్మీనృసింహ స్వామివారి దేవాలయంలో అధ్యయన ఉత్సవాల్లో భాగంగా పగల్ పత్తు ఉత్సవాలు భక్తి పారవస్యంగా జరుగుతున్నాయి. స్వామివారి సన్నిధిలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 23 వరకు ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవంలో కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలోని జోగంపేటలో ఎంజీఎన్ఆర్జీఎస్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ జరిగింది. ఉపాధి పథకం పనులపై ఆరా తీశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, సర్పంచ్ లక్ష్మి, వైసీపీ నేతలు జక్కు అప్పలస్వామి నాయుడు, పంచాయతీ కార్యదర్శి రఘురామ్, రాధిక పాల్గొన్నారు.

ఈపీఎస్ భాగ్యలక్ష్మికి అభినందన

విశాలాంధ్ర - మల్కాపురం: స్త్రీ వన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మికి జీవన సాఫల్య పురస్కారాన్ని అందించిన సందర్భంగా సెయింట్ ఆన్స్ కళాశాలలో అభినందన సమావేశం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ ఈ అవార్డ్ తమ సంస్థలో పనిచేసే భాగ్యలక్ష్మికి రావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, సుపీ రియర్స్ సిస్టర్ ఎల్సీ, సిస్టర్ జయశీల, సిస్టర్ జానీస్, సిస్టర్ రును, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, పూర్వ విద్యార్థినుల సంఘ ప్రతినిధి ముస్తారి బేగం తదితరులు పాల్గొన్నారు.

నేడు చింతపల్లికి ముఖ్యమంత్రి రాక

విశాలాంధ్ర - చింతపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 21న చింతపల్లి రానున్నారని ఆయన రాక కోసం గిరిజన ప్రాంత ప్రజలంతా ఎంతో ఆశక్తితో ఎదురు చూస్తున్నారని మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి, ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురీయా పుష్పలత. అన్నారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాట్లాడారు. సీఎం మన్య ప్రాంత పర్యటనకు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకొని మన్య ప్రాంత వాసులు వేలాదిగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

మృతుని కుటుబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పరవాడ: అయ్యప్ప దీక్షలో ఉండి ఇటీవల అకస్మాత్తుగా మృతిచెందిన ఈశ్వరరావు కుటుంబానికి నాయుడుపాలెం పీఠం అయ్యప్పస్వాములు ఆర్థిక సాయం చేశారు. ఈశ్వరరావు కుటుంబం ఆర్థిక పరిస్థితులను గమనించి పీఠం స్వాములు తమవంతుగా రూ.6 వేలు, కూండ్రపు మధు రూ.4వేలు, పీఠం గురుస్వామి కూండ్రపు శ్రీను రూ.6వేలు కలిసి మొత్తం రూ.15వేలు సమకూర్చారు. గురుస్వామి శ్రీను తదితరులు బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ నగదు సాయాన్ని అందజేసారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి సభను
విజయవంతం చేయండి

అరకు పార్లమెంటు సభ్యురాలు మాధవి

విశాలాంధ్ర - చింతపల్లి: నేడు చింతపల్లి చేయుచున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బాక్సైట్ అనుమతుల జీవో 97 ను రద్దుచేసి గిరిజన పక్షపాతిగా పేరు తెచ్చుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గడచిన నాలుగున్నర ఏళ్లలో గిరిజనులకు ఎన్నో మేలులు చేయడమే గాక నేడు తన జన్మదినాన్ని గిరిజనుల మధ్య జరుపుకునేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టే ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమాన్ని చింతపల్లిలో నిర్వహించేందుకు సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన్యప్రాంత పర్యటనకు రావడం శుభ పరిణామం అన్నారు. గిరిజనుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి ఈ పర్యటన నిదర్శనం అన్నారు. నాడు ఇచ్చిన హామీ నెరవేర్చి నేడు చింతపల్లి బహిరంగ సభకు విచ్చేయుచున్న జగనన్నకు గిరి "జనం" నీరాజనం పట్టాలని ఆ కార్యక్రమం విజయవంతం చేసేందుకు మన్యప్రాంత వాసులు వేలాదిగా తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు.

'ఆడుదాం ఆంధ్రా'లో అధికారులు

విశాలాంధ్ర - పీఎం పాలెం: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆడదాం ఆంధ్ర క్రీడలు విశాఖపట్నంలో బుధవారం ప్రారంభమయ్యాయి.

స్థానిక వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మధ్య జరిగిన 20-20 క్రికెట్ మ్యాచ్ రసవత్తరంగా సాగింది. ఆంధ్ర వారియర్స్, ఆంధ్ర జెయింట్స్ మధ్య హెూరాహెూరీగా ఈ మ్యాచ్ జరిగింది. ఆంధ్ర జెయింట్స్ కు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఆంధ్ర వారియర్స్ కు నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ కెప్టెన్లుగా వ్యవహరించారు. ఆంధ్ర జెయి%శీ%ట్స్ మొదటి 10 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 118 పరుగులు చేసింది. ఈ టీం కెప్టెన్ గుడివాడ అమర్నాథ్ 35 పరుగులు చేయగా, సందీప్ సాయి 62 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు.

ఆ తర్వాత బ్యాటింగ్కు దిగిన ఆంధ్ర వారియర్స్ 117 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో త్రినాథ్ 37, రామకృష్ణ 12, రాజీవ్ కుమార్ 14, సంతోష్ 44 పరుగులు చేశారు. 10 ఎక్స్ట్రా పరుగులతో వారియర్స్ 117 పరుగులు సాధించింది. తొలి ఇన్నింగ్లో ఆంధ్ర జెయింట్స్ ఒక పరుగు ఆధిక్యతతో నిలిచింది.

కూలిన మరో వంతెన

విశాలాంధ్ర - చోడవరం: అనకాపల్లి జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాలను కలుపుతూ బుచ్చయ్యపేట మండలం విజయరామరాజు పేట - వడ్డాది ప్రధాన రహదారిలో తాచేరు నదిపైన వున్న వంతెన బుధవారం ఉదయం కుప్ప కూలి పోవడంతో, రాకపోకలుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోవాడ సుగర్స్ క్రషింగ్ సీజన్ ప్రారంభం అవ్వడంతో చెరకు రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిలో విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం వేలాది మంది ప్రయాణం చేస్తూ వుంటారు. ఇప్పటికే ఇదే మండలంలో వడ్డాది - నర్సీపట్నం రహదారిలో పెద్దేరు నదిపై ప్రధాన వంతెన కూలిపోయి సంవత్సరం దాటినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో చోడవరం - నర్సీపట్నం రాకపోకలు వడ్డాది వరకే పరిమితం అయ్యాయి. ప్రస్తుతం వి.ఆర్.ఆర్.పేట వద్ద వంతెన కూలడంతో వడ్డాది గ్రామం ఒంటరిగా మిగిలి వడ్డాది జంక్షన్ నుండి వాహన రాకపోకలు నిలిచిపోయాయి.

ఎన్‌హెచ్ 5 హైవే
బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - జీకేవీధి: జీకేవీధి మండలం రంపుల ఎన్‌హెచ్ 5 హైవే బాధితులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు గడుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్‌హెచ్ 5 హైవే రోడ్డు నిర్మాణంతో భూములు పోయిన బాధితులకు తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొర్ర బాలయ్య, రంపుల శాఖ కార్యదర్శి సీందరి బాబురావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం

వైసీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధ



విశాలాంధ్ర - వి.మాడుగుల: ప్రస్తుత సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని అనకాపల్లి జిల్లా వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు, కె.కోటపాడు జడ్పిటిసి ఈర్లె అనురాధ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తులసి కళ్యాణ మండపంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిహెచ్‌బిఎల్ స్వామి, అధ్యక్ష, కార్యదర్శులు జోగి నాయుడు, చంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు రొబ్బా శ్రీను, కార్యవర్గ సభ్యులు ఏలూరి సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనురాధ మాట్లాడుతూ పత్రికలు రాజకీయ పార్టీలకు కొమ్ముకాయకుండా ప్రజల పక్షాన నిలవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఎప్పటికప్పుడు పత్రికల్లో ప్రచురించి, ఆ సమస్యలు పరిష్కరించే విధంగా పాత్రికేయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సిఈవో, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.పోలినాయుడు, మండల పరిషత్ అధ్యక్షులు వేమవరపు రామధర్మజ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు తాళ్లపురెడ్డి వెంకట రాజారాం, ఎంపిడిఓ మీనా కుమారి, డిప్యూటీ తహశీల్దార్ వి.సత్యనారాయణ, ఎస్సై పి.దామోదరనాయుడు, సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు,మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఎం.కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, వైసిపి టౌన్ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీను, వార్డు మెంబర్ జవ్వాది వరహాలుతో పాటు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు రాంబాబు, కిషోర్, రామకోటితో పాటు మాడుగుల జర్నలిస్టులు కుప్పిలి భవాని శంకర్, తాకాసి శ్రీను, ధర్మిశెట్టి పైడి నాయుడు, తేటకల్ల జనార్ధన్, మజ్జి సతీష్, వారధి మణికంఠతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్‌ఘాతంలో పూరిళ్లు దగ్ధం

విశాలాంధ్ర - ఎటపాక: విద్యుత్ ఘాతంలో పూరిళ్లు దగ్ధం అయి తీవ్ర ఆస్థి నష్టం వాటిల్లింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో మంగళవారం రాత్రి సమయంలో రావి భూషణం అనే వ్యక్తి పూరిళ్లు విద్యుత్ ఘాతంతో దగ్ధం అయింది. ఆ కుటుంబానికి స్థానిక విఆర్వో వీరమ్మ పరామర్శించి 50కెజిల బియ్యం అందజేసారు. విద్యుత్ ఘాతంలో ఇళ్లు కాలిపోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఆ కుటుంబానికి ప్రభుత్వం పక్కా ఇళ్లు మంజురు చేయాలని కోరారు.

1042వ రోజుకు ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్షలు 1042వ రోజుకు చేరు కున్నాయి. ఓటీసీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోరాట కమిటీ సభ్యులు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్నంత పని చేసిందని దొడ్డి దారిన ప్రైవేటు ఉక్కు సంస్థలను జిందాల్ కంపెనీతో విశాఖ ఉక్కులో భాగస్వామ్యం ఎం. ఓ. యు చేసి తెలుగు వారి ఆకాంక్షకు తూట్లు పొడిచిందని అన్నారు. ఈ చర్యకు ఒడిగట్టిన బిజెపి దానికి సహకరించిన రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు వచ్చే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. కేవలం 500 కోట్ల కోసం మూడు లక్షల కోట్లు ఉన్న కంపెనీ వారి ముందు మోకరిల్లేటట్టు చేయడంలో ఇక్కడి యాజమాన్యం అత్యు త్సాహం చూపించడంలో వ్యక్తిగత ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయన్నారు. సిబిఐ, విజిలెన్స్, కాగ్ వంటి రాజ్యాంగ సంస్థల ద్వారా వీరు చేసిన కుట్రపూరిత అవినీతికి పాల్పడిన యాజమాన్య పెద్దలకు తగిన గుణపాఠం తప్పదు అన్నారు. ఉద్దేశపూర్వకంగా ప్లాంటును నష్టాలు పాలు చేసిన కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఇక్కడ యాజమాన్యం కావాలని కోలుకోలేని దెబ్బ తీశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు ఆదినారా యణ, బి.అప్పారావు, కామేశ్వరరావు, కోయిలాడ శ్రీనివాస్, మొహిద్దిన్, ధనుంజయరావు, వి.కృష్ణం నాయుడు, సత్యనారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యమే
వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - చింతపల్లి: గ్రామ స్వరాజ్యమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు అన్నారు. మండలంలోని కిటుముల పంచాయతీ జాజులపాలెం గ్రామంలో ఆ పంచా యతీకి చెందిన వైకాపా నాయకుడు సుర్ల అప్పారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలను ఒకరోజు ముందుగా నిర్వహించేందుకు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కిటుముల అంజలి శనివారం పంచాయతీలలోని వివిధ గ్రామా లకు చెందిన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అదే క్రమంలో క్రీడా కారులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ జోనల్ ఇంచార్జ్ కిముడు శ్రీనివాస్, విశ్వ ప్రసాద్ నాయుడు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, పెదబరడ యంపిటిసి సభ్యుడు పొట్టిక లోవరాజు, కిటుముల సచివాలయం కన్వీనర్ వనము పోతురాజు, మాజీ ఎంపిటిసి సభ్యుడు ఉల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

బెస్ట్ ఆగ్రోలైఫ్
వినూత్న ఉత్పత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర- విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పరిష్కారాలను అందించే సుప్రసిద్ధ సంస్థ బెస్ట్ ఆగ్రోలైఫ్, విశాఖ పట్నంలోని మద్రిపాలెంలో మెగా-రైతు సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి 450 మంది రైతులు హాజరయ్యారు. టాంబో, అస్త్రశక్తి, వార్డెన్ మరియు ఐ ఆర్ ఎం ఏ సహా బెస్ట్ ఆగ్రోలైఫ్ యొక్క వినూత్న ఉత్పత్తులను ఆవిష్కరించడం మరియు ప్రదర్శించడం రైతు సమావేశంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన అంశం.

బెస్ట్ ఆగ్రోలైఫ్ అందించిన అత్యాధునిక పరిష్కారాల పట్ల పూర్తి ఆసక్తిని కనబరిచిన రైతులు ఉత్సాహంతో మరియు ఆసక్తితో వీటి గురించి తెలుసుకునే ప్రయత్నం చేశారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ నర్సయ్య, డిప్యూటీ జనరల్ మేనేజర్ నారాయణరెడ్డి సహా కంపెనీల ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న
అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర - హుకుంపేట: అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు నేటి ప్రభుత్వానికి పట్టడం లేదని ఐద్వా మహిళ జిల్లా కార్యదర్శి హైమావతి అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నుంచి మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించి దుకాణాల వద్ద భిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కే.కొండమ్మ, సెక్రటరీ డి.వసంతకుమారి, ప్రెసిడెంట్ వి.విజేత, కమిటీ సభ్యులు బి.సుధా, కే.భాగ్యలక్ష్మి, సిహెచ్ రాజేశ్వరి పాల్గొన్నారు.

అచ్యుతాపురం: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత ఎనిమిది రోజులుగా అంగన్వాడి టీచర్లు, ఆయాలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహించి ధర్నా నిర్వహించారు. తొమ్మిదో రోజు బిక్షాటన చేశారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, ఐద్వా మండల కన్వీనర్ ఆర్.లక్ష్మి, యూనియన్ నాయకులు వరలక్ష్మి, బి.జయలక్ష్మి, ఎల్.రవణమ్మ, ముత్యాలమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: రాష్ట్రంలో అంగన్వాడీల సమ్మెపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శిశు సంక్షేమ మంత్రి కనీస స్పందన లేకపోవడంతో అంగనవాడీల సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకుంది. అరకులోయ మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు వినూత్న రీతిలో టౌన్ షిప్‌లో భిక్షాటన చేశారు. మండల కేంద్రంలో ప్రతి ఒక్కరి దగ్గర వెళ్లి తమ న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేయక పోవడంతో భిక్షాటన చేసుకుంటున్నామని దానం చేయండని ఆదుకోండని మా కుటుంబాన్ని కష్టాల నుంచి గట్టెక్కించండి అంటూ భిక్షాటన చేశారు. రాబోయే రోజుల్లో మన అందరి ప్రభుత్వం వస్తుందని సమస్య కచ్చితంగా పరిష్కారం చేస్తామని అనేక ప్రాంతాల్లో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా గొంతు చించుకుని జగన్మోహన్ రెడ్డి ఓట్ల కోసం గారడి చేసి నట్టేట ముంచడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ మహిళల కన్నీరు ఎక్కడికి పోదని రాబోయే రోజుల్లో అది కచ్చితంగా ఆయనకు తగులుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.నాగమ్మ. పి.వెంకట్ లక్ష్మి, కే.లక్ష్మి, రాధభారతి, ఎస్.నిర్మల, పూజరి గౌరమ్మ, వంజన, చంప, లలిత, భవాని, సీత అంగన్వాడి టీచర్ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా పీపీఎల్ ఇండియా మ్యూజిక్ వాడరాదు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కాపీరైట్ ఉల్లంఘన కేసుల్లో పీపీఎల్ ఇండియా గణనీయమైన విజయాన్ని ఢిల్లీ హైకోర్టు అందించిందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. కొత్త ఏడాది క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఫోనోగ్రాఫిక్ (పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ పీపీఎల్ ఇండియా) 70 లక్షల పాటల విస్తృతమైన కేటలాగ్‌ను రక్షించేందుకు సిద్ధమైంది. దానికి కారణం... కాపీరైట్ ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఢిల్లీ హైకోర్టు అద్భుతమైన నిర్ణయాన్ని అందించిందన్నారు. ఢిల్లీ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులు పీపీఎల్ ఇండియాకు భారతదేశానికి అద్భుతమైన ప్రయోజనకారిగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు.

మహిళల ఆత్మరక్షణకు సదస్సు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో విద్యార్థినీల ఆత్మరక్షణకు సదస్సు నిర్వహించారు. మహిళా పోలీస్ దువ్వాడ కే.మీనుభూషణ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థినీలు ఏ దశలోనైనా ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేందుకు వీలుగా ఆత్మరక్షణ పద్ధతులపై విద్యార్థులకు ప్రయోగా త్మకంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా దిశా యాప్ ప్రతి ఒక్కరి దగ్గర ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డబ్ల్యూఈపీ ఇన్చార్జ్ కే.మృదులా దేవి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.సుధాకర్, రెక్టర్ వి. మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

బోట్ సహకారంతో అమెజాన్ డాట్ ఇన్‌లో క్రిస్మస్ ఉత్పత్తులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రానున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా బోట్ (బీ ఓఏటీ) సహకారంతో అమెజాన్ డాట్ ఇన్‌లో ప్రత్యేక క్రిస్మస్ బహుమతులు అందుబాటు లోకి తీసుకు వచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఆ ప్రత్యేక స్టోరు ఈనెల 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఫెరారో, శామ్సంగ్, కంఫీహెూమ్, ప్యూర్సేక్, వ్యాన్యుసేన్, వన్ప్లస్, లాక్మే, కెంట్, వీరోమోడా, మెదామ్ ఇంకా మరెన్నో ప్రముఖ బ్రాండ్ నుండి విస్తృతమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంచామన్నారు.

నేడు 'ఈ'కామర్స్‌పై సదస్సు

విశాలాంధ్ర - పరవాడ: జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కన్స్యూమర్ రైట్స్ సేఫ్‌గార్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండలంలోని వాడచీపురుపల్లి జడ్పీ హైస్కూల్లో 'ఈ'కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సొసైటీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ తెలిపారు. ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కార మార్గాలు, హాల్‌మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత, తూనికల్లో తేడాలు, కొలతల్లో మోసాలు, వినియోగదారుల రక్షణచట్టం లక్ష్యాలు, ప్రయోజనాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. వివరాలకు 7981301819ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

తహశీల్దార్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర - గంగవరం: అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం తహశీల్దార్‌పై దాడి చేసిన తీగల వలస పంచాయతీ సర్పంచ్, అతని కుమారుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు అక్రమ్, కార్యదర్శి జిలాని ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదని కారణంగా తహశీల్దార్‌పై దాడి చేయడం సమంజసం కాదని వారన్నారు.

22 నుండి హనుమద్వ్రతం

విశాలాంధ్ర - సింహాచలం: సింహాద్రినాథుని మెట్లమార్గంలో ఉన్న ఉప ఆలయం అయిన హనుమంతుని ఆలయంలో 22 నుండి 24వ తేదీవరకు శ్రీ హనుమద్వ్రతం జరుగనున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. శ్రీ హనుమద్వ్రతం విశేషంను ఆలయ ప్రధాన అర్చకస్వాములు గొడవర్తి శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ మృగశిరా నక్షత్రం హనుమంతునికి ఇష్టమైందన్నారు.

కొండా ఆదమ్మకి అంతిమ వీడ్కోలు

విశాలాంధ్ర -మారేడుమిల్లి: మండలంలో జీఎం వలస గ్రామంలో మాజీ ఎంపీటీసీ కొండా ఆదమ్మా బుధవారం అనారోగ్యంతో మరణించారు. సీపీఐ ఎం. ఎల్. న్యూ డెమోక్రసి పార్టీలో సుదీర్ఘ కాలంగా పని చేసారు. ఆదమ్మా మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ ఎం ఎల్, న్యూ డెమోక్రసి పార్టీ జిల్లా నాయకుడు కామ్రేడ్ కే. దూలయ్య ఆవేదన వ్యక్తం చేసారు. 2006 నుండి పార్టీ లో ఉంటూ గిరిజన సమస్యలపై పోరాడుతూ నిత్యం ప్రజల్లో ఉండేవారని కొనియాడారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - జీకేవీధి: చింతపల్లిలో ఈ నెల 21న జరిగే సిఎం జగన్ పర్యటనను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ కిముడు శివ రత్నం, ఎంపిపి బోయిన కుమారి కోరారు. బుధవారం మండలంలోని తీములబంద, నూతుల, నక్కలమెట్ట గ్రామాల్లో పర్యటించి గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తారని, కావున అందరూ సిఎం సభకు హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమలో వైస్ ఎంపిపి లు సప్పగడ్డ ఆనంద్, లోతా దేముడు, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, వైసిపి నాయకులు అరుణ్, గిరి, బాబీ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

గత ప్రభుత్వం ఆసుపత్రులను వాణిజ్య కేంద్రాలుగా మార్చింది

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రిలో అత్యాధునికమైన సీటీ స్కాన్ ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ మరొక వారం, పది రోజుల్లో అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ జిల్లా ఆస్పత్రిలో సీటీ స్కాన్ అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ పరిస్థితిని గమనించిన తాను అదాని ఫౌండేషన్ యాజమాన్యాన్ని సంప్రదించి సీటీ స్కాన్ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సీటీ స్కాన్ ఏర్పాటుకు సహకరించిన అదాని యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని చెప్పారు. సుమారు 15, 16 మండలాలకు చెందిన రోగులు ఈ ఆసుపత్రికి వస్తుంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి తెలియజేశారు. సీటీ స్కాన్ నిర్వహణకు సంబంధించిన వైద్యులను, సిబ్బందిని కూడా పూర్తిస్థాయిలో నియమిస్తున్నామని ఆయన తెలియజేశారు. అలాగే సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ఆసుపత్రిలో 50 పడకలతో కూడిన క్రిటికల్ కేర్ వార్డును కూడా ఏర్పాటు చేస్తున్నామని, ప్రాథమిక పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఆస్పత్రిలో డాక్టర్లు, నర్సుల సంఖ్యను గణనీయంగా పెంచామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. గతంలో ఏ ఆసుపత్రికి మంచి పరీక్షలు నిమిత్తం రోజుకు 400 నుంచి 600 మంది వరకు వచ్చే వారిని, ఇప్పుడు ఎనిమిది వందల నుంచి 1200 మంది వరకు వస్తున్నారని, ఇన్ పేషంట్ల కోసం 200 పడకల వార్డులు పూర్తి సౌకర్యాలతో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం ఈ ఆసుపత్రితో వ్యాపారం చేసుకుందని, జగన్మోహ రెడ్డి ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత రోగులకు సేవలు అందించడమే పరమావధిగా పని చేస్తోందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. పేదలకు వైద్యం అందించే విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, గత ప్రభుత్వం పేదలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. పేదలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే, పూర్తి స్థాయిలో కోరు కునేంత వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని అమర్నాథ్ చెప్పారు.

తెలంగాణలో సిపిఎస్ రద్దుకై హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

విశాలాంధ్ర - నర్సీపట్నం : ఏపీ సీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షులు సూర్యప్రకాష్, మాకవరపాలెం మండల అధ్యక్షులు శ్రీ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మాకవరపాలెం మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. అతి త్వరలో సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తానని స్పష్టమైన హామీ నిచ్చిన తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయానికి హర్షాతి రేకాలు వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేసారు. మాకవర పాలెం మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో రవీంద్ర బాబు, కోసూరు రాము ఏపీసీపీఎస్ ఈఏ సభ్యులు మరియు మాతృ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష పార్ట్ టైం ఉద్యోగులకు మద్దతు

సమగ్ర శిక్ష పార్టైమ్ ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకు తలపెట్టిన నిరవధిక సమ్మెకు ఏపీ సిపిఎస్ ఈఏ అనకాపల్లిజిల్లా తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నమని జిల్లా అధ్యక్షులు గాది సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి త్రినాద్ స్వామీ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 3 నెలలు నుంచి జీతాలు కూడా చెల్లించక పోవడం దారుణమని తక్షణం వారి జీతాలు సక్రమంగా చెల్లించి, వారి న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని పిలుపు ఇచ్చారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వం లో భాగమని గుర్తించి, న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఏనాడూ మనుగడ అంటే గెలిచిన దాఖలాలు లేవని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వంను నిలబెట్టడం తెలుసు గద్దె దించడం తెలుసు అని తెలంగాణ ఎన్నికల పునరావృతం అవుతాయి అనడం లో ఎలాంటి సందేహాలు లేవన్నారు. ఈ విధంగా ప్రభుత్వం ఉంటే ఖచ్చితంగా సార్వత్రిక ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

అంగన్వాడీల సమ్మెకి తెలంగాణ ఏఐటీయూసీ సంగీభావం

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక లోసిఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్వాడీ సమ్మెకి తెలంగాణ ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం బుధవారం తెలిపారు. అంగన్వాడీ సమ్మెకు ఏఐటీయూసీ ఎల్లప్పుడూ మీ పోరాటానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతామహా లక్ష్మి, భద్రాద్రి జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ గారు,చింతూరు డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, కృష్ణవరం ఎంపీటీసీ కంటే రాజు , వరద బ్రహ్మం,మూతయ్య తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి గారూ మా రహదారుల మాటేమిటి

ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్న రహదారులు పాలకులు, అధికారులకు కనిపించవా..

సిపిఐ పార్టీకి చెందిన ఎర్ర బొమ్మల ఎంపిటిసి సభ్యుడు సత్తిబాబు

విశాలాంధ్ర - చింతపల్లి : ఎన్నో ఏళ్లుగా వాహనదారులు, పాధాచారులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్న ఎర్రబొమ్మల పంచాయతీలోని సాడిక, ఎర్రబొమ్మల ప్రధాన రహదారి పాలకులు, అధికారులకు కనిపించదా అని ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లుగా పాలకులు అధికారుల నిర్లక్ష్యానికి సాక్షిగా నిలిచిన ఎర్రబొమ్మల పంచాయతీ పెద్దగడ్డ నుండి సాడిక, ఎర్రబొమ్మల మీదుగా కొండ వంచుల వెళ్లే ప్రధాన రహదారి మరమ్మత్తుల పాలై అధ్వానంగా తయారై వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నిసార్లు పత్రికలలో కథనాలు వచ్చినా, ఎంతమంది అధికారులు పాలకుల దృష్టికి సమస్యను తీసుకువచ్చినా ఫలితం లేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో రహదారుల నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నామని చెప్పుకునే పాలకులకు ఈ రహదారి సమస్య కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పుట్టినరోజు వేడుకలను చింతపల్లిలో నిర్వహించుకునేందుకు, విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసే సాకుతో చింతపల్లి పర్యటనకు రావడానికి కోట్లాది రూపాయల నిధులు వృధా ఖర్చు చేసి పాత భవనాలకు నూతన ఊపు రేఖలు అద్ది ముఖ్యమంత్రి మెప్పు పొందేందుకు తహతహలాడే ఉన్నతాధికారులకు గడచిన కొన్నేళ్లుగా తమ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్య పట్టదా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటనకు ఖర్చు చేసిన దాంట్లో పావలా వంతు నిధులు మన్య ప్రాంతానికి కేటాయిస్తే అన్ని గ్రామాలకు రహదారి సమస్య పరిష్కారం అయ్యేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎర్రబొమ్మల, కొమ్మంగి, అంజలి శనివారం పంచాయతీలలో నెలకొన్న రహదారుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

23న ఈ-కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ' పై సదస్సు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, అనకాపల్లి మండల కన్సూమర్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఈ నెల 23న ఉదయం 10 గంటలకు 'ఈ-కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ' అంశంపై అవగాహన సదస్సు జరగనుందని ఫెడరేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యురాలు సి.హెచ్.వి.సూర్య భాస్కరమ్ హాజరవుతారని ఆయన చెప్పారు. ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కార మార్గాలు, హాల్‌మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత, తూనికల్లో తేడాలు, కొలతల్లో మోసాలు, వినియోగదారుల రక్షణ చట్టం లక్ష్యాలు, ప్రయో జనాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. సదస్సుకు స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొనవచ్చున్నారు. పూర్తి వివరాలకు 9247166511 నెంబరును సంప్రదించాలని కాండ్రేగుల వెంకటరమణ ఆప్రకటనలో చెప్పారు.

తెదేపా చీఫ్ చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్, బాలకృష్ణలకు ఘనస్వాగతం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ తెదేపా అధినేత నారా చంద్ర బాబు నాయుడు, జనసేన అధినేత కె. పవన్ కళ్యాణ్, ప్రముఖ సీనియర్ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తదితర ప్రముఖులకు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయా పార్టీల నేతలు ఘనస్వాగతం పలికారు. ప్రముఖులంతా యువగళం ముగింపు సభకు విచ్చేశారు. విమానాశ్రయం నుండి నేరుగా విజయనగరం జిల్లా పోలిపిల్లి సభాప్రాంగణం కు బయలుదేరి వెళ్లారు. ఈ సభకు తెలుగు తమ్ముళ్ళు భారీగా తరలి వెళ్లారు. ఆంధ్ర ప్రదేశ్ లో అధికారంలోకి తెచ్చేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టి ఏపీలోని అన్ని జిల్లాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. నిన్నటితో యువగళం పాదయాత్ర ముగిసింది. సభకు విచ్చేసిన మాజీమంత్రి పరిటాల సునీతా సింహాద్రినాధుని దర్శించుకున్నారు.

స్కోడా ఆటో ఇండియా ధరలు పెంపు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : స్కోడా ఆటో ఇండియా జనవరి 1, 2024 నుండి తన శ్రేణి కార్ల రేట్లపై దాదాపు 2 శాతం ధరల పెంపును ప్రకటించింది. ఈ పెంపు మొత్తం స్కోడా ఆటో ఇండియా వాహనాలపై ప్రభావం చూపుతుంది కుషాక్ ఎస్ యూవీ, స్లావియా సెడాన్, కోడియాక్ లగ్జరీ సరఫరా, ఇన్‌పుట్, నిర్వహణ ఖర్చులు పెర గడం వల్ల ధరల సవరణ జరిగింది.స్కోడా ఆటో ఇండియా జులై 2021లో భారతదేశం కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన ఆల్-న్యూ ఎం క్యూ బీ - ఏ ఓ-ఐ ఎన్ ప్లాట్‌ఫామ్ ఆధారంగా కొత్త కుషాక్‌ను పరిచయం చేసింది. అదే ప్లాట్‌ఫామ్ ఆధారం =గా ఏప్రిల్ 2022లో స్లావియా సెడాన్‌ను ప్రవేశపెట్టింది. రెండు కార్లు ఇప్పుడు జీ సీ సీ మరియు ఇతర రైట్ హ్యాండ్ డ్రైవ్ మార్కెట్‌లకు ఎగుమతి చేయబడ్డాయి మరియు 2024లో వియత్నాంలోకి కంపెనీ ప్రవేశానికి నాయకత్వం వహించబోతున్నాయి.

గ్రంథాలయాన్ని సందర్శించిన ప్రసన్నకుమార్, సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - నర్సీపట్నం : రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎం.ఆర్. ప్రసన్నకుమార్, మిడ్ డే మీల్స్ డైరెక్టర్ సుబ్బారెడ్డిలు బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయ పని తీరును, చదువరులకు విశేష సేవలు అందిస్తున్న లైబ్రేరియన్ దమయంతిని అభినందించారు. నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారి చీడిపల్లి తలుపులు, ఎంఈఓ 2 నాగేంద్ర, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర అధికారులను కలిశారు. 21వ తేదీన చింతపల్లిలో జరుగు ముఖ్య మంత్రి కార్యక్రమం ఏర్పాట్లు సంబంధించిన ప్లాన్ రూపొందించారు.

యువగళం ముగింపు సభకు తరలివెళ్లిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - చీడికాద : మండలం లోని ఖండివరం గ్రామంలో మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి ఆధ్వర్యంలో టిడిపి మాడుగుల నియోజక వర్గ ఇన్చార్జి పివిజి కుమార్ ఆదేశాల మేరకు యువగళం ముగింపు సభకు ఆటోలలో సుమారు వందమంది కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో సింగంపల్లి పెదనాయుడు డోకల అప్పలనాయుడు ఎద్దు నాగరాజు ఎం.రామకృష్ణ జి.చిన్న పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

పరిశీలకులు జె.శ్యామలరావు ఆదేశాలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఓటర్ల జాబితా రూపకల్పనపై ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఆ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే ఇతర అధికారులు, బీఎల్వోలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ సెక్రటరీ, ఓటర్ల జాబితా పరిశీలకులు జె.శ్యామలరావు పేర్కొన్నారు. ఏ కోణంలో ప్రశ్న వేసినా సమాధానం చెప్పే విధంగా సిద్ధమై ఉండాలని సూచించారు. ఫారం 6, 7, 8 దరఖాస్తుల ఉద్దేశాలను, అందులో పొందుపరిచిన వివరాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హితవు పలికారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం విశాఖపట్టణం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈఆర్వోలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో అవలంబిస్తున్న విధానాల గురించి, చేపడుతున్న చర్యల గురించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. సమావేశంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న చర్యల గురించి జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పరిశీలకులకు వివరించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ఓటర్లలో చైతన్యం కల్పించామని, యువ ఓటర్లను చేర్పించామని తెలిపారు. ఓటర్ల జాబితా పరిశీలకులు జె.శ్యామలరావు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశం అనంతరం ఓటర్ల జాబితా పరిశీలకులు ఒక్కో నియోజకవర్గం నుంచి ఐదుగురేసి బీఎల్వోలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారి పోలింగ్ స్టేషన్ పరిధిలో సేకరించిన ఫారం 6, 7, 8 దరఖాస్తులను పరిశీలించారు. ఏయే దరఖాస్తు ఎందుకు ఉంటుంది. ఏయే చర్యలు చేపట్టాలి అనే అంశాలపై బీఎల్వోలను ప్రశ్నించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఈఆర్వోలు భాస్కర రెడ్డి, హుస్సేన్ సాహెబ్, లక్ష్మారెడ్డి, మూర్తి, శేషశైలజ, అఖిల తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడదాం : ఎంపీపీ ఈశ్వరి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో మండల అభివృద్ధికి పాటుపడదామని స్థానిక ఎంపీపీ బి. ఈశ్వరి చెప్పారు. కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఉషారాణి ఆధ్వర్యంలో ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేద్దామని ఆమె చెప్పారు.కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డ్రైవర్లు రాత్రివేళల్లో అందుబాటులో ఉండక పోవడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. గుంటసీమ సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించడం లేదని ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు సచివాలయ సిబ్బందిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, దీనిపై వెంటనే ఎంపీడీవో స్పందించాలని ఆ పంచాయతీ సర్పంచ్ జి నాగేశ్వరరావు చెప్పారు. వివిధ పోలీస్ కేసులు అయినప్పుడు సాల్వెన్సి సర్టిఫికెట్లను ఇవ్వకపోవడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, ఇకనుంచి సకాలంలో సాల్వెన్సీ జారీచేసే విధంగా చూడాలని సభ్యులు కోరారు. గ్రామాల్లో ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినా ప్రజా ప్రతినిధులను గౌరవించి ఆహ్వానించాలన్నారు. మండల వ్యాప్తంగా జరిగిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చూడాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ జానికమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి. ఆనందరావు ,తహసిల్దార్ సిహెచ్ నాగమ్మ, సర్పంచ్‌ల పొరం మండల అధ్యక్షుడు కేహరి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్ 2024కి శ్రీ నిర్మల నృత్య నికేతన్ విద్యార్థులు

విశాలాంధ్ర - పెందుర్తి : న్యూఢిల్లీలో జరుగనున్న 2024 గణతంత్ర దినోత్సవ వేడుకల పెరేడ్ సాంస్కృతిక ప్రదర్శనలకు జీవిఎంసీ 97వ వార్డు, చిన ముషిడివాడకు చెందిన శ్రీ నిర్మల నృత్య నికేతన్ విద్యార్థినులు ఆరుగురికి ఆహ్వానం లభించింది. ఈ పెరేడ్ లో పాల్గొనేందుకు ఈ నెల 25న బయలుదేరి ఢిల్లీ వెళ్ళను న్నట్లు నిర్మల నృత్య నికేతన్ ప్రిన్సిపల్ డా. బి.విజయ జ్యోతి తెలిపారు. పెరేడ్ రిహార్సల్స్‌లో దాదాపు నెల రోజులపాటు పూర్తిస్థాయి శిక్షణ పొంది జనవరి 26న జరిగే పెరేడ్‌లో తమ విద్యార్థులు పాల్గొననున్నారని ఆమె వెల్లడించారు. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవంలో శ్రీ నిర్మల నృత్య నికేతన్ నుంచి ఒక విద్యార్థి పాల్గొనేవారని, ఈ సంవత్సరం ఆరుగురికి అవకాశం రావడం చాలా ఆనందకరమైన విషయం అని విజయ జ్యోతి చెప్పారు. వందే భారత్ పోటీలలో తుది విజేతలుగా నిల్చిన శర్వాణిదేవి, కళ్యాణి, పూర్వజ రెడ్డి, పూజిత రెడ్డి, కార్తీక, చిరుమేఘన ఎంపిక అయ్యారని, ఈ బృందానికి సీనియర్ నర్తకి ప్రతిష్టాత్మక "ఇందిరాగాంధీ నేషనల్ ఎన్ ఎస్ ఎస్ అవార్డు 2015 గ్రహీత "ఇంద్రజ సుంకు, నాయకురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రిన్సిపల్ తెలియజేశారు.

సమస్యలను చెబుతూ బిక్షాటన చేస్తున్న కార్యకర్తలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అంగనవాడిల ఆందోళన, మండల కేంద్రంలో రేఖపల్లి జంక్షన్‌లో 9వ రోజుకు చేరింది సిఐటియు జిల్లా సభ్యులు సున్నం. రంగమ్మ బుధవారం రోజు పూలమాలవేసి ప్రారంభించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ జిల్లా సహాయ సభ్యులు సున్నం రంగమ్మ మాట్లాడుతూ అధికారుల ప్రయత్నాలన్నీ తిప్పి కొట్టాలని అంగన్వాడీ వాకర్స్‌కు పిలుపునిచ్చారు అధికారులు ఎన్ని చేసినా ధైర్యంగా నిలబడాలని మన సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఎవరు కూడా అధైర్య పడవద్దు అని వారు అన్నారు అంగన్వాడి వర్కర్స్ ఆందోళన కొనసాగింది. అంగన్వాడీల సమస్యలు రాష్ట్రప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నినాదాలతో దద్దరిలించారు అధ్యక్షురాలు నాగమణి కార్యదర్శి రాజేశ్వరి నాయకత్వంలో ఆందోళన కొనసాగుతుంది. మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో షాపు షాపుకు వెళ్తూ తమ సమస్యలను చెబుతూ బిక్షాటన చేస్తున్న కార్యకర్తలు రేఖపల్లిలోన అంగన్వాడి వర్కర్స్ సమ్మె వద్దకు ఐద్వా నాయకులు జిల్లా కార్యదర్శి ఐ. పద్మ మహిళా మండలి మండల కార్యదర్శి సున్నం పార్వతి అధ్యక్షులు కారం లక్ష్మి నాయకురాలు పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్న బాబు పంకు సత్తిబాబు సిపిఎం సీనియర్ నాయకులు వీర్ల నాగేశ్వరరావు హాజరత్ ఎస్ఎఫ్ఐ సుధీర్ అంగన్వాడి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పాస్టర్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం

ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెట్ నేరియన్స్ ఫెడరేషన్

విశాలాంధ్ర - గంగవరం : క్లస్టర్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ యన్ ఫెడరేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు పి అప్పన్న బాబు అన్నారు. పశుసంవర్ధక శాఖలో సిబ్బంది తగ్గింపు చర్యలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన క్లస్టర్ విధానం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. కాలంగా పారా వెటర్నరియన్స్‌లో నాలుగు రకాల క్యాడర్ సిబ్బంది పశు సంపద కొరకు, ప్రాథమిక చికిత్స, కాలంలో వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాలు, ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహణ పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందించే ప్రోత్సాహాలు వివిధ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఏ సమయంలో సిబ్బంది కొరత ఉందని అందువల్ల పశుసంవర్ధక సహాయందు ప్రాథమిక స్థాయిలో ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయమని కోరడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గ్రామ పంచాయతీల పరిధిలో పనిచేసే విధంగా ఉన్న రైతు భరోసా కేంద్రాలలో పశుసంవర్ధక సహాయకులను నియమించడం జరిగిందని వీరిని నియమించడం వల్ల మిగిలిన పోస్టుల్లో ఉన్న సచివాలయం యందు ఒక్కో పశుసంవర్ధక సహాయకుడు రెండు లేదా మూడు సచివాలయాల్లో ఇన్చార్జులుగా పనిచేయాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న పోస్టులను భర్తీ చేయక క్లస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి పారా వెటర్నరీ వ్యవస్థ స్థాయిని తగ్గించే విధంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పశుసంవర్ధక శాఖలో వివిధ కేడర్లలో 35 సంవత్సరాలు పైబడి సేవలు అందించి పంచాయతీరాజ్ శాఖలో ప్రాథమిక స్థాయిలో ఉన్న పశుసంవర్ధక సహాయకులుగా పనిచేయడం ఏమిటని ఆవేదన చెందుతున్నామన్నారు. మండల పశువైద్యశాలలో వైద్యాధికారి, వెటర్నరీ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్, గ్రామీణ పశు వైద్యశాలలో సీనియర్ పార పెట్టండి ఆఫీస్ అవార్డునెట్ ఉండాల్సి ఉండగా వాటిని భర్తీ చేయమని కోరడం జరిగిందని ఆయన అన్నారు.

రెండు ట్రక్కులను, ఆంధ్ర ఆర్టీసీ బస్సును దగ్ధం చేసిన మావోయిస్టులు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండలానికి సరిహద్దును గల ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బుధవారం రాత్రి సుమారు 7:30 గంటలకు జగదల్పూర్ నుండి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సును ఆసీర్ గూడెం గ్రామం వద్ద మావోయిస్టులు నిలిపివేసి దగ్ధం చేశారు. అలాగే మరో రెండు ట్రక్కులను డీజిల్ పోసి దగ్ధం చేశారు. చింతూరుకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఈ సంఘటన జరిగింది. ఆశీర్వాదం గ్రామం వద్ద తాగునీరు కోసం ప్రయాణికులు దిగిన తర్వాత ఈ సంఘటన చోటు చేసుకుందని సమాచారం. ఈ సంఘటనలో ఎవరు చనిపోలేదని గాయపడలేదని తెలిసింది



ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసమే 5వ రేల పండూమ్

జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చింతూరు బస్టేషన్ దగ్గర ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో జరిగే జాతీయస్థాయి రేలా పండుమ్ కరపత్రాలను ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకట రమణ, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏటిఏ) రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు అన్ని చట్టాలు, హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నప్పటికీ అధికారులు వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అలాగే వలస గిరిజ నేతరులు ఏజెన్సీ ప్రాంతంలో వలస వచ్చి ఆదివాసులకు రావలసిన సంక్షేమ పథకాలు అందకుండా రాజకీయ బలంతో లాక్కుంటున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ ప్రాంతాల్లో 29 శాఖల్లో ఉన్న 100% ఆదివాసి పట్టభద్రులతో ఉద్యోగ నియామకాలు భర్తీ చేయాలని పోరాడి సాధించిన జీవో నెంబర్ 3 ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫలితమే ఈరోజు ఆదివాసులు ఉద్యోగాలు పొంది ఉన్నారని తెలియ జేయడం జరిగింది. ఫిబ్రవరి 9 ,10, 11 న జరిగే జాతీయ స్థాయి రేలా పండగకు గ్రామ గ్రామాన ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉద్యోగస్తులు, మహిళలు, యువత తరలి వచ్చి ఈ పండగను విజయవంతం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ పిలుపునిస్తుంది. ఈ కార్యక్రమంలో కారం రవి, ఉమ్మల దుర్గారెడ్డి, సోడె ముత్తయ్య, పులి వీరయ్య, మీడియం కొండయ్య ,మినప నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.